
19-03-2025
బుధవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 179 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




నేడు SHINE U AXIS CHIT FUND(Pvt Ltd)లో చేరండి
అధిక వడ్డీ నుండి విముక్తి పొందండి
NO AUCTION -only commitment Chits
we give Pvt chits 5 Lakhs chits/ 10 Lakhs chits/ 25 Lakhs Chit/ 50 Lakhs Chits (cheque and promissory note) Govt Employees/ Pvt employees/ Business people's own house in Hyderabad
చిట్స్ పేమెంట్ బిజినెస్ వారు రోజువారీ చెల్లింపు చేసే అవకాశం ఉంది
Chits Payment Business people's possibility to make daily payment
హైదరాబాద్ లో సొంత ఇల్లు ఉన్నా కంపెనీ వారికి/ వ్యాపారస్తులకు/ ప్రభుత్వ ఉద్యోగులు/ ప్రైవేట్ ఉద్యోగులు వారికి ష్యూరిటీ లేకుండా (చెక్కులు మరియు ప్రామిసరీ నోట్ పై) 5 లక్షల చిట్స్/ 10 లక్షల చిట్స్/ 25 లక్షల చిట్స్/ 50 లక్షల చిట్స్ ఇవ్వబడును
9848962799

# దళితుల దశాబ్దాల వర్గీకరణ కల నెరవేర్చాం



**ఎస్సీ వర్గీకరణ డిమాండ్ ఈనాటిది కాదు, స్వాతంత్ర్యం వచ్చిన 15 ఏండ్లకే ఈ డిమాండ్ మొదలైందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. దళితుల దశాబ్దాల వర్గీకరణ కలను నెరవేరుస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి, కేబినెట్ సబ్‌కమిట్ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, ఇతర సభ్యులకు ధన్యవాదాలు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై మంత్రి దామోదర అసెంబ్లీలో కీలక ప్రసంగం చేశారు. వర్గీకరణ కోసం ఉమ్మడి ఏపీలో పలు ఉద్యమాలు జరిగాయి. వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 6 నెలల్లోనే మేం వర్గీకరణ చట్టం చేసుకుంటున్నాం.**

...మిగతాది 2 లో

**జయభేరి, హైదరాబాద్, మార్చి 18 :**

2025 ఫిబ్రవరి 4వ తేదీ (సోషల్ జస్టీస్ డే), మార్చి 18వ తేదీలు చరిత్రలో నిలిచిపోతాయి. గతంలో ఓసారి వర్గీకరణ చేసినా, కోర్టు తీర్పులతో నిలిచిపోయింది.నాటి వర్గీకరణకు, నేటి వర్గీకరణకు పెద్దగా తేడా లేదు. కేవలం 1.78 లక్షల జనాభా ఉన్న 26 కులాలు మాత్రమే ఇతర గ్రూపుల్లో చేర్చబడ్డాయి. మొత్తం మాదిగల్లో ఈ 26 కులాల జనాభా 3.43 శాతమే కావడం గమనార్హం. మిగిలిన 33 కులాలు, పాత గ్రూపుల ప్రకారమే కొనసాగుతున్నాయి. ప్రపంచంలో అనేక దేశాల్లో వర్ణ వివక్ష, బానిసత్వం ఉంటే, మన దేశంలో అత్యంత నీచమైన అంటరానితనం ప్రజలను పీడించింది.19వ శతాబ్దంలో అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, ఆత్మగౌరవం కోసం మహాత్మ జ్యోతిరావు పూలె, మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు ఎందరో పోరాటాలు చేశారు. తత్ఫలితంగా ఉపశమన చర్యలు, సంఘ సంస్కరణలు ప్రారంభమయ్యాయి. 1931లోనే తొలిసారి కుల గణన చేశారు. 1936లో షెడ్యూల్డ్ కులాల జాబితాను ప్రకటించారు. అంబేద్కర్ పోరాట ఫలితంగా దళితులకు విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించారు.అంబేద్కర్ విద్యావకాశాల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఆర్థిక స్వావలంభన కోసం ఉద్యోగాలు, పాలనలో భాగస్వామ్యం కోసం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారు. కానీ, ఆ రిజర్వేషన్ల ఫలాలు షెడ్యూల్డ్ కులాల ప్రజలందరికీ వారి వారి జనాభా ప్రాతిపదికన పంపిణీ కాలేదు. ఇదే దళిత సమాజంలో ఆందోళనకు, అసంతృప్తికి కారణమైంది. స్వాతంత్ర్యం వచ్చిన 15 ఏండ్లకే, 1965లోనే ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు బీఎన్ లోకూర్ కమిటీని అప్పటి ప్రభుత్వం నియమించింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అవసరాన్ని నాడే ఆ కమిటీ గుర్తించింది. మా వాటా, హక్కులు మాకు కావాలని ప్రజలు ఆందోళన చేయడంతో 1975లో పంజాబ్ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసింది.
1990వ దశకం నాటికి ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఉధృతమైంది. ఫలితంగా నాటి ప్రభుత్వం జస్టీస్ రామచంద్రరాజు నేతృత్వంలో 1996లో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. వెనుకబాటుతనం, జనాభా, చారిత్రక నేపథ్యం ఆధారంగా షెడ్యూల్డ్ కులాలను 4 గ్రూపులుగా వర్గీకరించి, రిజర్వేషన్లు అమలు చేయాలని కమిషన్ సూచించింది. కమిషన్ సూచనల మేరకు 2000వ సంవత్సరంలో షెడ్యూల్డ్



# వెల్ కమ్ టూ సునీత

2 లో

# సామాజిక న్యాయం పై కీలక అడుగు..!

2 లో



## దేశ ఐక్యతా స్ఫూర్తిని సుదృఢం చేసిన మహా కుంభమేళా

**జయభేరి, న్యూఢిల్లీ మార్చి 18 :**

మహా కుంభమేళా దేశ ఐక్యతా స్ఫూర్తిని సుదృఢం చేసిందని, అటువంటి భారీ జన సందోహంతో మేళా నిర్వహించగల భారత సత్తాను ప్రశ్నించినవారికి గట్టి సమాధానం ఇచ్చిందని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ఉద్ఘాటించారు. ప్రధాని మోడీ లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ, ప్రభుత్వం, సమాజం నుంచి అసంఖ్యాక ప్రజల తోడ్పాటు ఫలితమే మహా కుంభమేళా విజయం అని చెప్పారు. 'దాదాపు ఒకటిన్నర నెలల పాటు భారత్‌లో మహా కుంభమేళా గురించిన ఉత్సాహాన్ని, ఉత్సుకతను తిలకించాం. కోట్లాది మంది భక్తులు అంకితభావంతో కలసివచ్చిన,


...మిగతాది 2 లో

## పవన్, లోకేశ్ కు కీలక బాధ్యతలు

**జయభేరి, విజయవాడ, మార్చి 18:**

చంద్రబాబుదూకుడుగా ఉన్నారు. దూకుడు మీద నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒకవైపు పాలనను పరుగులు ఎక్కిస్తూనే మరోవైపు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఏకకాలంలో ఈ పనులన్నీ పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపించాలన్న ప్రయత్నంలో ఉన్నారు. ఇంకోవైపు పోలవరం ప్రాజెక్టు పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్తో పాటు మంత్రి లోకేష్ కు ఆయన కొన్ని రకాల బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. వీలైనంతవరకూ రాజకీయ అంశాలకు సంబంధించి ఆ ఇద్దరు నేతలకు బాధ్యతలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.కూటమి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసింది. ఇప్పటికే అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తోంది.

...మిగతాది 3 లో





## ఇదేమి ప్రభుత్వం

### క్వశ్చన్ అవర్ లేకుండా అసెంబ్లీనా

**జయభేరి, హైదరాబాద్, మార్చి 18:**

అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రి హరీష్ రావు చిట్ చాట్ లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశ్నోత్తరాల పై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈరోజు కీలకమైన ప్రశ్నలు ఉన్నాయని సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలను రద్దు చేసుకుంది. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామన్నారు. తెలంగాణ ప్రభుత్వం హెచ్ఎండియే భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తుంది. టీజీఐఐసి 10 వేల కోట్లు, హెచ్ఎండియే ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎం డబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసి ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు.. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను సైతం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు. ఆంధ్ర జలదోపిడి కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు

...మిగతాది 3 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## దళితుల వర్గీకరణ కల నెరవేర్చాం

కులాలను A, B, C, D గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లు అమలు చేశారు. అత్యంత వెనుకబడిన రెల్లి, దాని ఉపకులాలను గ్రూప్ Aలో చేర్చి, వారికి కమిషన్ సూచనల ప్రకారం అదనపు ప్రయోజనం కల్పించారు. వారి జనాభా ప్రకారం 0.25 శాతం రిజర్వేషన్ రావాల్సి ఉండగా, 1 శాతం రిజర్వేషన్ కల్పించారు. దీన్నే ప్రిఫరెన్షియల్ ట్రీట్ మెంట్ అన్నారు. కోర్టు కేసులు, సుప్రీంకోర్టు తీర్పుతో 2004 నుంచి వర్గీకరణ ఆగిపోయింది. 2006లో దవిందర్ సింగ్ వర్సెస్ పంజాబ్, కేసుతో పంజాబ్‌లోనూ వర్గీకరణ ఆగిపోయింది. నాటి నుంచి గతేడాది వరకూ వర్గీకరణ కేసులో సుప్రీంకోర్టులో విచారణ కొనసాగింది. 2023 డిసెంబర్‌లో ప్రజలందరి దీవెనతో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఆ వెంటనే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న వర్గీకరణ కేసులో, వర్గీకరణకు అనుకూలంగా వాదించేందుకు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్‌ను నియమించాం. సుదీర్ఘ విచారణ, వాదోపవాదనల అనంతరం గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చరిత్రాత్మక తుది తీర్పును ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చునని పేర్కొంది. వర్గీకరణకు ఎంపిరికల్ డేటాను ప్రమాణికంగా తీసుకోవాలని చెప్పింది."వర్గీకరణ లేకుండా, షెడ్యూల్డ్ కులాలలోని అత్యంత అణగారిన వర్గాలు రిజర్వేషన్లలో వారి చట్టబద్ధమైన వాటాను పొందలేరు'' అని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.

''రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డ్ కులాలను ప్రోత్సహించే చర్యలు తీసుకోవడానికి, చట్టాలను రూపొందించడానికి ఆర్టికల్ 341 అడ్డురాదు.''అని స్పష్టం చేసింది. రాజకీయ కారణాలతో కాకుండా, అందరికీ న్యాయం జరిగేలా వర్గీకరణ చేయాలని సూచించింది. ఇందుకోసం అక్షరాస్యత, వృత్తి, జనాభా, ఉద్యోగవకాశాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులను ప్రమాణికంగా తీసుకోవాలని ఆదేశించింది. దీన్నే సుప్రీంకోర్టు ఎంపిరికల్ డేటాగా వర్ణించింది. ఎంపిరికల్ డేటా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినా వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. దేశంలో వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రంగా నిలుస్తామని ప్రకటన చేశారు. ఇచ్చిన మాటను నిలుపుకునే లక్షణం మా నాయకుడిది. సుప్రీం కోర్టు తీర్పును పరిశీలించి, వర్గీకరణను అమలు చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించిన సబ్ కమిటీ, దీనిపై మరింత అధ్యయనం అవసరం అని భావించింది. హైకోర్టు రిటైర్డ్ జడ్జితో వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసి, అధ్యయనం చేయించాలని సూచించింది.

రిటైర్డ్ జడ్జి, జస్టిస్ షమీమ్ అక్తర్ చైర్మన్‌గా వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలోని పాత పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను కమిషన్ తెలుసుకున్నది. ప్రజల నుండి మొత్తం 8 వేలకుపైగా విజ్ఞాపనలను కమిషన్ స్వీకరించింది. ఎస్సీల జనాభా, అక్షరాస్యత, ఉపాధి, విద్యా సంస్థలలో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆర్థిక స్థితిగతులు, రాజకీయ ప్రాతినిధ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించింది. 82 రోజుల్లో అధ్యయనం పూర్తి చేసి, 199 పేజీల నివేదికను ఫిబ్రవరి 3, 2025 న ప్రభుత్వానికి సమర్పించింది. 59 షెడ్యూల్డ్ కులాలను I, II, III మూడు గ్రూపులుగా విభజించాలని వన్ మ్యాన్ కమిషన్ సిఫారసు చేసింది. సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అత్యంత వెనుకబడిన 15 కులాలను మొదటి గ్రూపులో చేర్చారు. వీటి జనాభా 1,71,625 (మొత్తం SC జనాభాలో 3.288%). సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగాల పరంగా అత్యంత వెనకబడి ఉన్నందున ఈ గ్రూప్‌కు ప్రిఫరెన్షియల్ ట్రీట్ మెంట్ ఇచ్చి, వారి జనాభా శాతానికి మించి 1% రిజర్వేషన్ కేటాయించారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మధ్యస్థంగా ప్రయోజనం పొందిన 18 కులాలను గ్రూపు 2లో చేర్చారు. ఈ 18 కులాల జనాభా 32,74,377 ఉండగా, వీరికి 9% రిజర్వేషన్లు కేటాయించారు. సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా మెరుగైన ప్రయోజనం పొందిన 26 కులాలను గ్రూప్ 3లో చేర్చి, వారికి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

పాత A గ్రూపులోని 4 కులాలు, పాత B గ్రూపులోని 10, పాత C గ్రూపులో 20 కులాలు ఇప్పుడు కూడా అవ్వే గ్రూపులో కొనసాగుతున్నాయి.పాత వర్గీకరణకు, కొత్త వర్గీకరణకు తేడా ఎక్కువగా లేదు. మొత్తంగా 33 కులాలు పాత, కొత్త వర్గీకరణలో యథావిధిగా కొనసాగాయి. కొత్తగా చేరిన యాటాల, వల్లువాన్ కులాలతో కలిపి 26 కులాలు మాత్రమే ఇతర గ్రూపుల్లో చేర్చబడ్డాయి. ఈ 26 కులాల జనాభా 1,78,914(మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో ఈ 26 కులాల జనాభా శాతం 3.43 మాత్రమే). సామాజిక, ఆర్థిక పరిస్థితులు, చారిత్రక నేపథ్యం కారణంగా షెడ్యూల్ కులాలను 2 లేదా 4 గ్రూపులుగా వర్గీకరించడం ఆచరణ సాధ్యం కాదు అని కమిషన్ తన అధ్యయనం ద్వారా తేల్చింది.ఎస్సీ సమాజాన్ని "అభివృద్ధి చెందిన" "అభివృద్ధి చెందని" 2 గ్రూపులుగా విభజించడం వలన వనరుల పంపిణీలో అసమతుల్యత మరియు అసమానతలకు దారితీస్తుందని సూచించింది. ఎంపీరికల్ డేటా, కమిషన్ అధ్యయనం ప్రకారం.. 4 గ్రూపులుగా వర్గీకరించే స్థాయిలో షెడ్యూల్డ్ కులాల మధ్య తేడాలు లేనందున, 3 గ్రూపులుగా వర్గీకరించి, రిజర్వేషన్లు అమలు చేయాలని కమిషన్ సూచించింది. మా వాటా, మాకు కావాలన్న 30, 40 సంవత్సరాల ఆకాంక్ష ఈరోజు నెరవేరుతోంది. వర్గీకరణ ఏ కులానికీ వ్యతిరేకం కాదు, ఇది కేవలం సోషల్ జస్టిస్. కాంగ్రెస్ మొదట్నుంచీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది. గతేడాది ఆగస్ట్ 1న సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్ వచ్చిన వెంటనే, నేను సీఎం రేవంత్ రెడ్డికి తెలిపాను. ఆయన జడ్జ్‌మెంట్ వచ్చిన గంటలోనే వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ప్రకటన చేశారు.

వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా నిలుస్తామని ప్రకటించారు. 6 నెలల్లో ప్రక్రియ పూర్తయి, చట్టం వచ్చేలా రేవంత్‌రెడ్డి చేశారు. ఇది ఆయన కమిట్‌మెంట్, నిబద్ధత, దార్శనికత్వానికి నిదర్శనంఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావడం నా అదృష్టం, గతంలో ఎస్సీ సబ్ ప్లాన్, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ఇప్పుడు వర్గీకరణలో భాగస్వామిగా ఉండడం నాకు దక్కిన అదృష్టం. సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని కోరుకునేవారంతా బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సభ సంపూర్ణంగా వర్గీకరణను ఆమోదిస్తుందని' మంత్రి దామోదర రాజనర్సింహ ఆకాంక్షించారు.

## దేశ ఐక్యతా స్ఫూర్తిని సుదృఢం చేసిన మహా కుంభమేళా

సౌకర్యాలు, అసౌకర్యాల గురించిన ఆందోళనలను అధిగమించిన వైనం మన గొప్ప బలానికి తార్కాణం' అని మోడీ పేర్కొన్నారు.'దేశంలోని ప్రతి ప్రాంతం, ప్రతి మూల నుంచి జనం సమీకృతమైన మహోన్నత కార్యక్రమం మహా కుంభమేళా. ప్రజలు తమ స్వాతిశయాలను వీడి 'నేను' అని కాకుండా 'మనం' అనే భావనతో ప్రయాగ్‌రాజ్‌లో సమీకృతమయ్యారు' అని ప్రధాని చెప్పారు. ముఖ్యంగా ప్రపంచం అస్తవ్యస్తంగా ఉన్న సమయంలో మహా కుంభమేళాలో భారీ స్థాయిలో సమైక్యత ప్రదర్శన భారత బలాన్ని చాటిచెప్పిందని మోడీ అన్నాను. 'ఐక్యతా స్ఫూర్తి ఎటువంటి కుయత్నాలనైనా ఛేదించేంత దృఢమైనది' అని ఆయన పేర్కొన్నారు. 'భిన్నత్వంలో ఏకత్వం భారత ప్రత్యేకత అని సదా చెబుతున్నాం. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో దాని మహోన్నత రూపాన్ని చూశాం. ఈ భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసుకోవడం మన బాధ్యత' అని ప్రధాని చెప్పారు. విభిన్న భాషలు, యాసలు మాట్లాడే ప్రజలు త్రివేణి సంగమం తీరాన 'హర్ హర్ గంగే' అని నినదించడం 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్'ను చాటిందని, ఇది ఐక్యత భావనను పెంచిందని ఆయన చెప్పారు. భారత్ నవ తరం మహా కుంభమేళాలో పాల్గొనడంఆనందదాయకమని ప్రధాని అన్నారు. అనేక మంది రాజకీయ నాయకులు, నటులు, విదేశీ ప్రముఖులు కూడా కుంభమేళాలో పాల్గొన్నారు.'సమస్త ప్రపంచం మహా కుంభమేళా రూపంలో భారత వైభవాన్ని చూసింది. మహా కుంభమేళాలో జాతీయ చైతన్యాన్ని తిలకించాం. ఇది కొత్త విజయాలకు స్ఫూర్తి ఇస్తుంది' అని ప్రధాని ఉద్ఘాటించారు. 'మహా కుంభమేళా విజయంలో పలువురు ప్రజల పాత్ర ఉంది.

ప్రభుత్వం, సమాజం 'కర్మ యోగులు' అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను' అని ప్రధాని మోడీ ప్రతిపక్షాల నినాదాలు, నిరసనల మధ్య చెప్పారు. ఆ నిరసనల వల్ల ప్రధాని ప్రసంగం అనంతరం లోక్‌సభను కొద్దిసేపు వాయిదా వేయవలసి వచ్చింది. ప్రధాని మోడీ స్వయంగా ఫిబ్రవరి 5న త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం చేసి, గంగా మాతకు ప్రార్థనలు చేసిన విషయం విదితమే.

# వెల్ కమ్ టూ సునీత

**సునీతా విలియమ్స్.. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆమె రాక కోసం ఎదురుచూస్తోంది. వారం రోజుల కోసమని అంతరిక్షంలోకి వెళ్లిన ఆమె.. 9 నెలల తర్వాత భూమి మీదకు రానున్నారు. ఐఎస్ఎస్‌తో.. నాసా క్రూ10 మిషన్ డాకింగ్ ప్రక్రియ కూడా విజయవంతమైంది. దాదాపు 300 రోజుల తర్వాత ఆవిడ తిరిగి వచ్చారు**





గతేడాది అంతరిక్షంలోకి వెళ్లిన సునీత విలియమ్స్.. దాదాపు 300 రోజుల తర్వాత దివి నుంచి భువికి తిరిగిరానున్నారు. ఆమె రాక కోసం.. ఈ భూగోళమంతా ఎదురుచూస్తోంది. ఆవిడని తిరిగి రప్పించేందుకు.. నాసా చేపట్టిన క్రూ10 మిషన్ డాకింగ్ ప్రక్రియ సైతం విజయవంతమైంది. ఆస్ట్రోనాట్స్.. కొత్త క్రూకు వెల్‌కమ్ చెప్పారు. ప్రస్తుతం ISSలో 11 మంది ఆస్ట్రోనాట్స్ ఉన్నారు. 2 రోజుల పాటు హ్యాండోవర్ ప్రక్రియ పూర్తి కావడంతో బుధవారం సునీత విలియమ్స్.. భూమి మీదకు చేరుకున్నారు.సునీత విలియమ్స్.. అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారత సంతతి మహిళ. వ్యోమనౌకలో తలెత్తిన లోపాలతో.. ఆమె 9 నెలలుగా పైనే ఉండిపోయారు. గతేడాది జూన్ 5న సునీత అంతరిక్షంలోకి వెళ్లారు. తిరిగి అదే నెలలో భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. కానీ.. అది జరగలేదు. సునీత స్పేస్‌లోకి వెళ్లి.. 280 రోజులు దాటింది.

భూకక్ష్యకు సుమారు 400 కిలోమీటర్ల ఎత్తున ఉన్న ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌కి.. సునీతను, ఆమె సహ వ్యోమగామి బుచ్ విల్మోర్‌ని.. బోయింగ్ స్టార్‌లైనర్ విజయవంతంగా తీసుకెళ్లింది.వారిని అక్కడ దించేసిన తర్వాత.. అది పనిచేయడం మానేసింది. నాసా టీమ్ భూమి మీద నుంచి స్టార్‌లైనర్‌కు చేసిన రిపేర్లు కూడా పనిచేయలేదు. అలా.. వారం రోజుల కోసం వెళ్లి.. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీత విలియమ్స్.. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ క్రూ 10 వ్యోమ నౌకను స్పేస్‌లోకి పంపారుసునీత స్పేస్ ఎపిసోడ్‌లో గమ్మత్తైన విషయం ఏమిటంటే.. స్టార్ లైనర్ స్పేస్ షిప్‌ని టెస్ట్ చేసేందుకు వెళ్లిన సునీత, విల్మోర్.. అదే స్టార్ లైనర్ పనిచేయకపోవడంతో.. అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు.. వాళ్లిద్దరూ క్షేమంగా భూమి మీదకు దిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోవడం వల్ల.. సునీత ఆరోగ్య కాస్త క్షీణించింది. ఆవిడ బరువు తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. అంతరిక్షంలో పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని..అందువల్ల బలహీనంగా కనిపిస్తున్నారని చెబుతున్నారు. దీర్ఘకాలంలో అంతరిక్షంలో ఉన్నవారికి.. స్పేస్ ఎనీమియా వస్తుంది. మైక్రో గ్రావిటీకి గురై.. ఎర్ర రక్తకణాల క్షీణత ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే.. ఇప్పటివరకు రిలీజైన ప్రతి ఫోటోలో.. సునీత ఆత్మవిశ్వాసంతో.. చిరునవ్వుతో కనిపించారు.అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను ఎలాగైనా భూమిపైకి తీసుకురావాలని నాసా విశ్వ ప్రయత్నాలు చేసింది. ప్రతిసారి ఏదో ఒక ఆటంకం ఏర్పడి.. పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టాక.. సునీతా విలియమ్స్, విల్మోర్‌ని..భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను.. స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. దాంతో.. వారి రాకపై ఓ క్లారిటీ వచ్చింది. మార్చి 19న నాసా క్రూ10 మిషన్ ద్వారా.. వాళ్లిద్దరూ తిరిగి భూమికి వచ్చారు.9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఎన్నో అనుమానాలని పటాపంచలు చేస్తూ.. సునీత, విల్మోర్ భూమిపై కాలు మోపనున్నారు. సునీతా విలియమ్స్ భారతీయ మూలాలున్న మహిళ. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి ఉర్సులిన్ స్లోవేనియన్ మహిళ. సునీత అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి. కానీ.. ఆవిడ గతంలో ఎప్పుడూ ఇన్ని రోజుల పాటు అంతరిక్షంలో ఉండలేదు. ఇప్పుడు ఆవిడ క్షేమంగా భూమిపైకి తిరిగి రావాలని అంతా కోరుకుంటున్నారు.

ఎంత ఎత్తుకు ఎదిగినా.. మూలాల్ని మర్చిపోవద్దంటారు. ఈ విషయంలో.. సునీత విలియమ్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. భారతీయ మూలాలున్న ఆమె.. మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను మర్చిపోలేదు. అంతరిక్షంలోకి వెళ్లినా.. భారతీయత గొప్పదనాన్ని చాటారు. ఇండియన్ యూత్‌కు.. స్ఫూర్తిగా నిలిచారు.అమెరికాలో పుట్టి పెరిగినా.. సునీతా విలియమ్స్ ఎప్పుడూ తన సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోలేదు. ప్రతి మిషన్‌లో.. ఆమె తన భారతీయతని చాటే ప్రయత్నం చేసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కి భగవద్గీతను తీసుకెళ్లినా.. స్పేస్‌లోనే దీపావళిని జరుపుకున్నా.. ఆమె తన భారతీయ వారసత్వం పట్ల ఉన్న గౌరవాన్ని.. అనేక విధాలు ప్రదర్శించారు.

బోయింగ్ స్టార్‌లైనర్‌లో అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు.. సమోసాలను తీసుకెళ్లారు.తనకెంతో ఇష్టమైన భారతీయ వంటకాల పట్ల.. ఆమెకున్న ప్రేమను వ్యక్తం చేశారు. అంతరిక్షంలో సునీతకు మరపురాని అనుభవం ఏదైనా ఉందంటే.. స్పేస్ స్టేషన్‌లో దీపావళి జరుపుకోవడమే. భారత్ నుంచి వలసెళ్లిన తన తండ్రిని గుర్తు చేసుకుంటూ.. దీపావళి జరుపుకున్నారు. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో దీపావళిని జరుపుకోవడం వల్ల.. భారతీయ వారసత్వంతో ఆమెకున్న కనెక్షన్ ఎంత గొప్పదో అందరికీ అర్థమైంది. సాంస్కృతిక మూలాల్ని.. ఆమె ఎప్పటికీ మర్చిపోదనే విషయం.. అప్పుడే తెలిసింది.సునీతా విలియమ్స్.. తన జీవితంలో ముఖ్యమైన మార్గదర్శకాలుగా ఉన్న భగవద్గీతని సైతం అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. అందులోని బోధనలు.. ఆమెకు బలాన్ని, ఓదార్పును అందించాయని తెలిపారు. స్పేస్ స్టేషన్‌లో.. ఈ పవిత్ర గ్రంథాలు ఆమెకు శాంతిని చేకూర్చాయి.

విశ్వంలోని సుదూర ప్రాంతాల్లోనూ లోతుగా పాతుకుపోయిన ఆధ్యాత్మికత.. ఎలాంటి మార్గదర్శకత్వాన్ని అందించగలదో సునీత చూపించారు. తన కెరీర్ అంతటా.. సునీత ఎంతోమంది భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమె సక్సెస్ స్టోరీ.. చాలా మందికి సైన్స్, టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనల్లో కెరీర్ కొనసాగించేందుకు ప్రేరణనిచ్చింది. యువత.. తమని తాము బలంగా నమ్మలని.. అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ప్రోత్సహించారు. సునీత జర్నీ.. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అంకితభావం, కృషితో.. ఏదైనా సాధ్యమేనని నిరూపిస్తుంది.సునీత.. తన అంతరిక్ష ప్రయాణంలో.. వినాయకుడి విగ్రహాన్ని కూడా తీసుకెళ్లారు. గణపతి తన జీవితంలో మార్గదర్శిగా ఎలా ఉన్నాడో.. ఆమె వివరించారు. గణేశుడిని అంతరిక్షంలోకి తీసుకెళ్లడం ద్వారా.. సునీతా విలియమ్స్ తన భారతీయ మూలాలతో ఉన్న సంబంధాన్ని.. ఈ ప్రపంచానికి చాటి చెప్పింది. తన సంస్కృతి, ఆధ్యాత్మికతలో కొంత భాగాన్ని.. అంతరిక్షం దాకా మోసుకెళ్లింది. ఆమె ఎంత దూరం ప్రయాణించినా.. సాంస్కృతిక, ఆధ్యాత్మిక గుర్తింపు.. ఆమె ప్రయాణంలో ప్రధాన భాగంగా ఉందని తెలియజేసింది. ఈ చర్యలన్నింటితో.. భారతీయ వారసత్వంతో తనకున్న సంబంధాన్ని.. అంతరిక్షం నుంచి అందరికీ చాటి చెప్పింది సునీతా విలియమ్స్.

# సామాజిక న్యాయం పై కీలక అడుగు..!

## సాకారం అయ్యేనా..!? బిజెపి వైఖరి ఏంటి!?

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని గతంలో కామారెడ్డి మీటింగ్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరపున రేవంత్ రెడ్డి మాట ఇచ్చి ఏడాది కాలంలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ బీసీ రిజర్వేషన్లకు పై కీలక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42 శాతాల్ని కేటాయించాలని శాసనసభలో ప్రవేశపెట్టి తమ మాటను నిలబెట్టుకోవాలని చూసింది. ఇంతవరకు బాగానే ఉన్నా వాస్తవానికి బీసీ 42 శాతాన్ని రిజర్వేషన్ కల్పించాలంటే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో కాంగ్రెస్ పార్టీకి తెలుసు. ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కులగణన సర్వేను జరిపించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన మాట ప్రకారమే రాహుల్ గాంధీ అభ్యర్థన మేరకు కట్టుబడి ఉన్నామంటూ బీసీలకు సామాజిక న్యాయం కచ్చితంగా చేసే విషయంలో వెనకడుగు వేసేదే లేదంటూ తెలంగాణ శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టారు. ఇదే విషయంపై జయభేరి ప్రతిష్టాత్మకంగా" జయభేరి" అందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కడారి శ్రీనివాస్ కలం నుండి జాలు వారిన రాజకీయ సమగ్ర విశ్లేషణ..!**

గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో బీసీలకు 34 శాతం ఉన్న వాటాను 24 శాతం వరకు తగ్గించేసారని ఎంపీటీసీ జెడ్పిటిసి లో 18 శాతం వరకు తగ్గించారని కాంగ్రెస్ పార్టీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పని తీరును తప్పు పట్టింది. ఇక బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక తీరుగా ఎన్నికల తర్వాత ఒకటిగా అంటూ మాట మారుస్తూ బీసీలకు తీరని అన్యాయం చేస్తుంది అంటూ కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్ దాఖలు చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అన్నట్టుగానే బిజెపి ఒకవైపు బీసీ కులగనకు వ్యతిరేకం అంటూ బీహార్లు అఖిలపక్షం వేస్తామని నితీష్ కుమార్ చెప్పడం ఎలాగనునకు అనుకూలమనడం ఇక ఆర్ఎస్ఎస్ రాజకీయ రిజర్వేషన్లకు మేము వ్యతిరేకమని చెప్పడం దీనివల్ల జార్ఖండ్లో అమిత్ షా ఇచ్చిన మాట ముఖ్యదాకలు అయినట్టే కనిపిస్తున్నాయి. నిజానికి బీసీలకు దామాషా ప్రకారం కచ్చితంగా 42% ఇవ్వటానికి కట్టుబడి ఉన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టే ఏడాది కాలంలో చేసి చూపించింది. విద్య ఉద్యోగ స్థానిక లోకల్ బాడీ ఎన్నికల్లో కచ్చితంగా బీసీలకు న్యాయం జరగాలని ఉద్దేశంతోనే బీసీలకు 42% రిజర్వేషన్ కలిగించినట్టు చెబుతుంది కాంగ్రెస్ పార్టీ... ఇది ఇలా ఉంటే సుప్రీంకోర్టు తీర్పును ఒకసారి మనం పరిశీలిస్తే ఐయాం ప్రభుత్వాలు ఇచ్చిన రిజర్వేషన్లపై 1961లో మైసూర్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఓటు వేసింది.. అలాగే అనంతరామన్ కమిషన్ ఎస్సీలకు 15% ఎస్టీలకు 6% బీసీలకు 25% ప్రవేశపెట్టింది. దీని తర్వాత మురళీధర్ రావు కమిషన్ 84% బీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి ఆనాడు హైకోర్టు కొట్టివేసింది. ఎందుకంటే తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాల్సిన రాజ్యాంగ సవరణంలో పెట్టకుండా తమకు ఇష్టం వచ్చినట్టుగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ పెంచితే కోర్టులు జోక్యం చేసుకొని



ఆ రిజర్వేషన్ను కొట్టి వేసే పరిస్థితి ఏర్పడుతుంది. 1993లో పివి గారిని ఒప్పించి తొమ్మిదవ షెడ్యూల్లో రాజ్యాంగపరంగా చేశారు కాబట్టి ఆ రోజున కొంతవరకు బీసీలకు న్యాయం జరిగింది. ఇక ఇదే కేసులో ఇంద్ర సహాయం కోర్టు 9 మంది చర్చిలకు 103వ రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లు అమలు పరిచారు. ఇక మహారాష్ట్రలో 2018లో మరాఠా కమ్యూనిటీకి 68% రిజర్వేషన్ కల్పిస్తే దానిని హైకోర్టు కొట్టు వేసింది. ఇక బీహార్ 69 రిజర్వేషన్ కల్పిస్తే పాట్నా కోర్టు ఆ రిజర్వేషన్లు కొట్టివేసింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో తీసినవిస్తోంది. దీనికిగాను ఈ డబ్ల్యూ ఎస్ 10% రిజర్వేషన్లు పెంచారు.

**కేంద్రంతో పోరాటం కచ్చితంగా చేయాల్సిందే మరి కేంద్రం నుంచి జరగాల్సిందేంటి..!?**

శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచిన విధి విధానాన్ని కచ్చితంగా లోక్సభ రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం కావాలి. అలా ఆమోదం పొందిన రాష్ట్ర గవర్నర్ సంతకంతో పాటు దేశ రాష్ట్రపతి సంతకాన్ని తీసుకొని ఆ తర్వాత తొమ్మిదవ షెడ్యూల్లో రాజ్యాంగ సవరణ చేస్తే కానీ అప్పుడు బిసి 42% రిజర్వేషన్ అమలు అవుతుంది. అలాకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తమకు ఇష్టం వచ్చినట్టు చేసుకుంటే అది హైకోర్టు కొట్టి వేసే ప్రమాదము లేకపోలేదు. కాబట్టి కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం లోక్సభ రాజ్యసభలో ఆమోదం తెలుపుకోవడానికి ఇండియా కూటమి సపోర్టు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి కచ్చితంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం ప్రథమ కర్తవ్యం. కేంద్రం ఇప్పటికే రెండు నాలుకల దూరంతో మాట్లాడుతున్న సందర్భంలో రాష్ట్రంలో బిజెపి పార్టీ తరపున ఉన్న సీనియర్ నేతలు దీనికి సమాధానం చెప్పాలి... నిజానికి బీసీ 42% రిజర్వేషన్ చట్ట ప్రకారంగా జరిగితే కనక కచ్చితంగా మరికొద్ది రోజుల్లోనే ఈ రిజర్వేషన్ బీసీలకు వర్తించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ చట్టపరంగా కల్పించకపోతే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు కల్పించిన రిజర్వేషన్ కూడా రద్దయే అవకాశం లేకపోలేదు...

**బీ ఆర్ఎస్ ప్రభుత్వం కులగల తప్ప అని చెప్పడం అవివేకం..!?**

నిజానికి గత ప్రభుత్వంలో కేసీఆర్ ఒకే ఒక కుటుంబం ఒకే ఒక్క రోజు చేసిన సర్వే తప్పుల తడకగా ఉన్న ఇదే కుల గణన నిజం అని చెప్పి ఆనాటి ప్రభుత్వం దాన్ని పబ్లిక్ డొమైన్ లో పెట్టకపోవడం ఒక తప్పైతే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 1,3,000 మందితో 160 కోట్ల నిధులతో 50 రోజులపాటు తెలంగాణ కులగణన చేసింది. ఇది తప్పు అని చింతపండు నవీన్ శాసనసభ మండలిలో



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్, పొలిటికల్ ఎనలిసిస్టు, కవి, రచయిత, గాయకుడు, సామాజిక ఉద్యమకారుడు

కులగలను పత్రాన్ని కాల్చివేయడం అవివేకంగా ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఏ రోటి కాడి పాట ఆ ఆ పాట పాడే చింతపండు నవీన్ కాంగ్రెస్ పార్టీ కొరడా దెబ్బకు సస్పెండ్ అయిపోయిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎమ్మెల్సీని మాత్రం విడవకుండా పదవి అనుభవిస్తూనే తల్లి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తూ అధికారాన్ని చెలాయిస్తున్నాడు. నిన్న మొన్న చూసుకుంటే ప్రతిపక్ష నేత కేటీఆర్ దగ్గరికి వెళ్లి మాట్లాడడం మంతనాలు జరుపుతుండడం ఎందుకు ప్రధాన సాక్ష్యంగా చెప్పుకోవచ్చు..

ఏది ఏమైనా బీసీలకు 42% రిజర్వేషన్ కొనసాగాలంటే కచ్చితంగా లోక్సభ రాజ్యసభ ఆమోదం ముద్ర పొంది రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో పాటు దేశ రాష్ట్రపతి ఆమోదం పొందుకున్న తర్వాత రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో సవరణ జరిపిన తరువాతనే 42% బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ అమలులో ఉంటుందనే విషయం ప్రజలు గమనించుకోవాలి ముఖ్యంగా బీసీలు అర్థం చేసుకోవాల్సిన సమయం ఇప్పుడు ఉంది...

# పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంను కొనసాగించలేరు

- బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ

✍ జయభేరి, దేవరకొండ :



ఏ చిన్న కార్యక్రమం అయినా అరెస్టులతో ఆగమాగం అవుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడీ ప్రభుత్వం అని బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ లు తెలిపారు.మంగళవారం బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ , బీఆర్ఎస్వి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కీ తరలించారు.ఈ సందర్భంగా వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ లు మాట్లాడుతూ.....అడుగడుగునా అక్రమ అరెస్టులతో ముందుకు సాగుతున్న రేవంత్ సర్కార్ అని వారు తెలిపారు. సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు కేవలం 12000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశాడు అని తెలిపారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తా అని చెప్పి మోసం చేశారు అని తెలిపారు.నేటి వరకు కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్లు గాని ఫీజు రియంబర్స్మెంట్ కానీ ఇవ్వలేదు అని వారు గుర్తు చేశారు.మహిళా విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తానని చెప్పిండు, చేయూత కింద ₹2500 ఇస్తానని చెప్పి మోసం చేశారు అని తెలిపారు.జాబ్ క్యాలెండర్ వేస్తానని దానిని జోక్ క్యాలెండర్ గా తయారుచేసి నిరుద్యోగులను నిండా ముంచినాడు అని వారు తెలిపారు.1023 గురుకులాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని ఇప్పటికే దాదాపు 83 పైగా విద్యార్థులు మరణించారు అని తెలిపారు.ఆ విద్యార్థి మరణానికి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి దే. తక్షణమే మరణించిన విద్యార్థులకు ప్రతి ఒక్క విద్యార్థికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తు లో బీఆర్ఎస్వి కమిటీ కచ్చితంగా మా పార్టీ అధినేత కేసిఆర్ గారి దిశ నిర్దేశకత్వంలో ప్రయాణిస్తూ మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్వి విద్యార్థుల సమస్యల పట్ల విద్యార్థుల కోసం నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మెడలు వంచైనా అమలు చేయిస్తామని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయినా వారి లో బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు ఉన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం



- బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి
- బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని డిమాండ్

✍ జయభేరి, పరకాల, మార్చి 18:

విద్యుత్ఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. విషయం తెలిసిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బాధితులు రేణుకుంట్ల కుమారస్వామి(ధర్మ), సమ్మయ్య కుటుంబాలను పరామర్శించారు. సంఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు, నిత్యావసర వస్తువులు, వంటసామాగ్రి, 5 క్వింటాళ్ల బియ్యం, రూ.1 లక్ష నగదు కాలి బూడిద అయినట్లు బాదితులు మాజీ ఎమ్మెల్యేకు తెలుపుతూ వాపోయారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. పరకాల తహసీల్దార్ కు ఫోన్లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడాతూ ఘటన స్థలాన్ని సందర్శించి ఇరుకుటుంబాలకు తక్షణమే బియ్యం, నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కోరారు. భాదితులకు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందివ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు చల్లా, పెద్ది



✍ జయభేరి, పరకాల, మార్చి 18:

వరంగల్ జిల్లా సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ పసునూరి సారంగపాణి తల్లి లచ్చమ్మ మృతి చెందగా వారి స్వగ్రామమైన కాపులకనపర్తిలోని వారి నివాసంలో ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం లచ్చమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్, లోకేశ్ కు కీలక బాధ్యతలు

అందుకే ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టు పాలనను అందించాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువు కావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో మే నెల నుంచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. నిధుల సమీకరణతో పాటు కేంద్రంతో సమన్వయానికి చంద్రబాబు విలువైన సమయాన్ని కేటాయిస్తారని తెలుస్తోంది.మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. రాజకీయంగా కూడా కూటమికి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది. ఇంకో వైపు టిడిపి, జనసేన మధ్య విభేదాలు ప్రారంభమైనట్లు కనిపిస్తున్నాయి. ఇటువంటి సమయంలో చంద్రబాబు పూర్తిస్థాయిలో రాజకీయ అంశాలపై దృష్టి పెట్టె పరిస్థితి లేదు. అందుకే జనసేన నుంచి పవన్, టిడిపి నుంచి లోకేష్ రాజకీయ అంశాలకు సంబంధించి బాధ్యతలు తీసుకుంటారని తెలుస్తోంది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఒకటికి రెండుసార్లు పార్టీ శ్రేణులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించుకుందామని.. మరోసారి జగన్మోహన్ రెడ్డికి చాన్స్ ఇస్తే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని కూడా పవన్ హెచ్చరించారు. అదే సమయంలో లోకేష్ సైతం టిడిపి శ్రేణులను కట్టడి చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. కూటమి మరో 15 ఏళ్లపాటు కొనసాగాలని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. దానిని చెప్పే పరిస్థితి ఉండకూడదని లోకేష్ సైతం పార్టీ శ్రేణులను సర్దుబాటు చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉంది. రెండు పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించే అవకాశం ఉంది. అందుకే తెలుగుదేశం పార్టీ పరంగా ఆ పరిస్థితి రాకుండా ఉండేందుకు లోకేష్ తనవంతుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికివారుగా తమ పార్టీలను బలోపేతం చేస్తూనే.. సమన్వయంతో ముందుకెళ్లాలని భావిస్తున్నారు. ఈ విషయంలో చంద్రబాబు ఆ ఇద్దరు నేతలకు బాధ్యతలు అప్పగించారు. మరి వారు ఎంతవరకు వర్కౌట్ చేస్తారో చూడాలి.

## ఇదేమి ప్రభుత్వం

సకాలంలో ఏర్పాటు చెయ్యకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు.బీఆర్ఎస్ హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం.ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేం 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తామన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. యాసంగి సీజన్ సంబంధించి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. మల్లన్న సాగర్ క్రింద పంటలు ఎండిపోతున్నాయి. ప్రాజెక్టులలో నీళ్లు ఉన్నా, పంటలకు నీళ్లు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయి. సిద్ధిపేట నియోజకవర్గంలో 43,363 మంది రైతులు ఉన్నారు. వారిలో 22,949 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యింది. ఇంకా 20,514 మంది రైతులకు రుణమాఫీ కాలేదు. ఇంకా 22 వేల మంది రైతులకు రైతు భరోసా రాలేదు. 39 కోట్లు రైతు భరోసా అందింది. రావాల్సింది 37 కోట్లు ఉంది.రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50% మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండియే భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది.మా మూడవ ప్రశ్న “యాసంగి పంటలు ఎండిపోతున్నాయి” అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. ప్రాజెక్టుల కింద పంటలు ఎండిపోతున్నాయి అంటే ఇది మా ప్రభుత్వ బాధ్యత అని నిన్నే నీటిపారుదల శాఖ అంగీకరించింది. అయితే దేవాదుల కింద వందల ఎకరాల పంటలు ఎండిపోయాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టులలో నీళ్లు లేవు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి.మూడవ ప్రశ్న వరి ధాన్యం కొనుగోలు పై మా పల్లా రాజేశ్వర్ రెడ్డిది ఉండేది. వరంగల్ జిల్లాలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పాలమూరు జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్‌లో నీళ్లు ఉన్నా, రైతులకు నీళ్లు ఇవ్వడం లేదు. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది.స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? ప్రశ్నోత్తరాలు నిర్వహించడం తప్పనిసరి. ఒకవేళ జీరో అవర్ పెట్టకపోయినా, కచ్చితంగా క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీష్‌రావు అన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన గందే

- వైశ్య మిత్రుల సహకారంతో బస్ స్టాండ్ కేంద్రంగా చలివేంద్రం ఏర్పాటు

✍ జయభేరి, పరకాల, మార్చి 18:



పరకాల బస్ స్టేషన్ లో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చలివేంద్రం (కూల్ వాటర్) ఏర్పాటు చేశారు. పరకాల బస్టాండ్ లోకి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు నిత్యం విద్య, వ్యాపార అవసరాల నిమిత్తం రవాణా చేస్తుంటారు. అందులో భాగంగా వేసవికాలం దృష్ట్యా ప్రజల దహార్తి తీర్చడానికి మా వంతు సహాయంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. పరకాల పట్టణానికి చెందిన వైశ్య మిత్రులు అరుణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ యజమాని గందె వెంకటేశ్వర్లు, సంజయ్ మెడికల్స్ యజమాని నాగబండి సంజయ్, గంగా వాటర్ ప్లాంట్ యజమాని ఇమ్మడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రజా సేవలో భాగంగా చలివేంద్రంను ఏర్పాటు చెయడం జరిగినది. ఈ సందర్భంగా గందే వెంకన్న మాట్లాడుతూ ఎండాకాలం మార్చి మాసం మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చే సదుద్దేశంతో తమ వంతు సహాయం అందించే దిశగా పరకాల బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకులకు చల్లని నీళ్లను అందించాలనే ఉద్దేశంతో మార్చి నుండి ఎండాకాలం పూర్తయ్యే వరకు చలివేంద్రమును నిర్వహిస్తామని తెలియ జేయడం జరిగినది.

మానవసేవయే మాధవ సేవగా భావించి ఈ చలివేంద్రమును ఏర్పాటు చేయడం ఆనందంగా, ఎంతో సంతోషంగా ఉందని, ప్రజల సహాయ సహకారాలతో దేవుని అనుగ్రహంతో రాబోయే కాలంలో మరింత ప్రజా సేవ చేయడానికి కృత నిశ్చయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బస్ డిపో ఎస్ టీ ఐ.కృష్ణకుమారి, బస్టాండ్ ఇన్చార్జి సురేందర్, డిపో కంట్రోలర్ రమేష్, సి ఆర్ సి. తిరుపతి, విలేజి బస్సు ఆఫీసర్ సదానందం బస్ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్ఎఫ్ ఇండియాలో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

✍ జయభేరి, పరవాడ :



అనకాపల్లి జిల్లా పరవాడ జేఎన్పీసీలో ఉన్న ఎస్ఎన్ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు మార్చి 04 నుంచి మార్చి 10 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించామని ఎస్ ఎన్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మరియు డైరెక్టర్ కుమార్ సన్ రాజేంద్రన్ పేర్కొన్నారు. ఈ వారోత్సవాల ముగింపు వేడుక మార్చి 18న నిర్వహించబడింది. ఈ వారంలో ఈహెచ్ఎస్ విభాగం ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికుల కోసం ప్రసంగం, క్విజ్, డ్రాయింగ్ పోటీలు, భద్రతా నినాదాలు మరియు రంగోలీ వంటి వివిధ భద్రతా పోటీలను నిర్వహించమని అదనంగా సమీపంలోని పరవాడ పాఠశాల విద్యార్థుల కోసం డ్రాయింగ్ పోటీ కూడా ఏర్పాటు చేశామని అని అన్నారు. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివ శంకర్ రెడ్డి, ఎస్ఎన్ఎఫ్ ఇండియా చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కుమారేసన్ రాజేంద్రన్ మరియు ఫ్యాక్టరీ మేనేజర్ పాండవ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా కార్యక్రమాలు మరియు పోటీలలో విజేతలను సత్కరించారు.ఈ వారోత్సవాలు భద్రతా చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్యమైన పాత్రను పోషించాయిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పైడిమాంబ ఆలయ పునర్నిర్మాణ స్థల సేకరణకు విరాళ సేకరణ

- గ్రామ పెద్దలకు స్థల విక్రయ నిమిత్తం 2లక్షలు విరాళం అందేజేసిన పైలా ప్రసాద్

✍ జయభేరి, పరవాడ :



మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామంలో పైడిమాంబ ఆలయంను మళ్ళీ పునఃనిర్మాణం చెయ్యాలని గ్రామ పెద్దలు తీర్మానం చెయ్యడంతో అటుగా నాయకులు అడుగులు పడడంతో ఇప్పుడు ఉన్న అమ్మవారి ఆలయ ప్రాగణం వెడల్పు పెంచడానికి పక్కన ఉన్న రైతులు దగ్గర కొంత స్థలం అవసరం అవ్వడంతో స్థలం కొనుగోలు నిమిత్తం పరవాడ గ్రామ కాపురాస్తులు పైల సత్యనారాయణ (షిప్ యార్డ్) కుమారుడు పైలా ప్రసాద్ వారి విరాళంగా 2 లక్షల రూపాయలు చెక్ ను పరవాడ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలకి మంగళవారం ఆలయం వద్ద అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణంలో తాము భాగస్వామ్యం కావడం అనేది అమ్మవారి దయ తమపై ఉండడం వలనే జరిగిందని అమ్మవారి ఆలయ పునఃనిర్మాణం పనులు తొందరగా మొదలు పెట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు, ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు,ఉప సర్పంచ్ బండారు రామారావు, గ్రామ నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, పైల రామచంద్రరావు, పైల అప్పలనాయుడు, చీపురుపల్లి సన్యాసిరావు, పైల సురేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దారుణం


- ఫేర్వెల్ పార్టీ లో సినిమా ఫైట్ లా కొట్టుకున్న పాఠశాల విద్యార్థులు... పోలీసుల రంగ ప్రవేశం



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని (జడ్పిహెచ్ఎస్) జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫేర్వెల్ పార్టీ సందర్భంగా 9వ, 10 వ తరగతి విద్యార్థులు సినిమా ఫైట్ ను తలపించేలా పాఠశాల లోపల ఫైట్ జరిగింది. 10వ తరగతి చదువుతున్న విద్యార్తులు కొట్టారు అంటూ తొమ్మిదవ తరగతి విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థి ఫోన్ చేయడంతో తల్లిదండ్రులు,బంధువులతో వచ్చిన విద్యార్థి బంధువులు సినిమా ఫైట్ తలించేలా పాఠశాలలోని విద్యార్థులను చితక భదారు. వెంటనే ప్రధాన ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బైటి నుంచి వచ్చి విద్యార్థులను కొట్టిన వ్యక్తులకు పోలీసులు పట్టుకోని పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళ్లడం జరిగింది. పెద్దల సమక్షంలో ఇరు వర్గాల వారిని సర్ది చెప్పడంతో పాటు మరోసారి ఇటువంటి గొడవలు జరగకుండా చూస్తామని విద్యార్థుల తల్లితండ్రులు పోలీసులకు హామీ ఇచ్చారు.

## క్షయ(టీబీ) వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం




✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టీసీ డిపోలో వైద్య ఆరోగ్యశాఖ దేవరకొండ యూనిట్ ఆధ్వర్యంలో క్షయ (టీబీ) వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ పాల్గొని మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యాధి నిర్ధారణకు తప్పనిసరి పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. వ్యాధి నిర్మూలన సహకరించాలని, రోగి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ టీబీ నిర్మూలన కోసం వైద్య ఆరోగ్యశాఖ వారికి ఆర్టీసీ సిబ్బంది సహకరించాలని సూచించారు. టీబీ వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, వైద్యాధికారులు మనోహర్, సఫియా బేగం, విజయ ప్రసాద్, ఖలీం,సైదులు,ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ ద్వారా 500 కోట్లు లూటీ చేస్తున్న సెలబ్రిటీస్

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 18:




పోలీస్ డిపార్ట్మెంట్ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేస్తున్న సెలెబ్రిటీలపై చాలా తీవ్రమైన యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే హర్ష సా, బన్నీ సన్నీ యాదవ్ వంటి వారి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. త్వరలోనే యాంకర్ శ్యామల, బిగ్ బాస్ కంటెస్టెంట్స్ విష్ణు ప్రియ టేస్టీ తేజ వంటి వారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. వీరితో పాటు రీతూ చౌదరి, కిరణ్ గౌడ్, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, ఇలా మొత్తం మీద 11 మంది టాప్ సెలబ్రిటీస్ పై కేసులు నమోదు చేసారు. వీరిపై త్వరలోనే కఠినమైన యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది. చిన్న పిల్లల జీవితాలతో ఆడుకునే ఇలాంటి మహమ్మారి యాప్స్ ని ప్రమోట్ చేయడం చాలా తప్పు కదా, సెలెబ్రిటీస్ తప్పు అని తెలిసి కూడా ఎందుకు ప్రమోట్ చేస్తున్నారు అంటే, అందుకు కారణం డబ్బు.ఒక సినిమా లేదా ఒక సీరియల్ చేస్తే వీళ్లకు ఎన్ని కోట్లు వస్తాయో తెలియదు కానీ, బెట్టింగ్ యాప్స్ కి ప్రమోట్ చేస్తే 500 కోట్ల రూపాయిల వరకు సంపాదించుకోవచ్చు అట. హర్ష సాయి అలా 500 కోట్ల రూపాయిల డీల్ ని రీసెంట్ గానే కుదురించుకున్నాడట. ఇతనికి యూట్యూబ్ లో కోటి మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇక ఆ రేంజ్ లో రెమ్యూనరేషన్ డిమాండ్ చేయకుండా ఎందుకు ఉంటాడు చెప్పండి?, ఇవన్నీ పోలీస్ డిపార్ట్మెంట్ దృష్టికి వెళ్లడంతో వెంటనే యాక్షన్ తీసుకోవడం మొదలు పెట్టారు. కేసు ఇలా నమోదు అయ్యింది, అలా ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ రీతూ చౌదరి '#సే నో టూ బెట్టింగ్ యాప్స్' అంటూ ఒక వీడియో ని చేసి అప్లోడ్ చేసింది. ముందు నుండే ఇలాంటి క్యాంపైన్స్ ఎందుకు రన్ చేయలేదు?, దెబ్బ పడితే కానీ నొప్పి తెలియలేదు అన్నమాట. ఇప్పుడు దీనిపై ఫుల్ నెగటివ్ క్యాంపైన్ నడుస్తుంది కాబట్టి, ఎవ్వరూ చేయడం లేదు, భవిష్యత్తులో వేడి తగ్గిన తర్వాత మళ్ళీ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయరని గ్యారంటీ ఏమిటి. డబ్బు మనిషి చేత ఎలాంటి పనిని అయినా చేయిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసుల చర్యలు ఎలా ఉండబోతున్నాయి అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారిన అంశం...



## సీపీఆర్ ద్వారా మనిషి ప్రాణాలను కాపాడిన వైద్యుడికి సత్కారం

- మనిషికి ఆయూవు పోసేది భగవంతుడు అనేది ఓ నమ్మకం. ఆ నమ్మకానికి రూపం ఇచ్చిందే వైద్యుడు

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని వినాయక హాస్పిటల్ కు చెందిన డాక్టర్ మద్ది విజయ్ కుమార్ (క్లినికల్ కార్డియాలజిస్ట్) కు మంగళవారం పట్టణ యువకులు పూలు,శాలువలతో ఘనంగా సత్కారించారు. సోమవారం గుండెపోటుతో కుప్పకూలిన వ్యక్తిని సిపిఆర్ చేసి ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడి ప్రముఖులచే ప్రశంసలు అందుకున్నారు. వ్యక్తిగత జీవితాలను సైతం ప్రక్కన పెట్టి నిత్యం రోగుల ఆరోగ్యం, ప్రాణాలే సర్వంగా భావించి నిస్వార్థ సేవలు చేస్తున్న ప్రాణదాతల సేవలు వెలకట్టలేనివని యువకులు కొనియాడారు. వాస్తవానికి దేవరకొండ పట్టణంలో వైద్య వృత్తి కత్తి మీద సాములా అయిందని, వెనుకబడిన గిరిజన ప్రాంతంలో ఇలాంటి గొప్ప డాక్టర్లు ఉండడం మనందరి అదృష్టంగా భావించాలని అన్నారు. సన్మాన కార్యక్రమంలో అజ్మీర్, అల్తాఫ్, ఇలియాస్, ఇంతియాస్, మహేష్‌లు పాల్గొన్నారు.

## రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిక్కవానిపాలెం లో సీసీ రోడ్డు నిర్మాణం



✍ జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తిక్కవానిపాలెం పంచాయతీ లో రాంకీ ఫౌండేషన్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సీసీరోడ్లులను మంగళవారం రాంకీ ఫౌండేషన్ వారు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా విశాఖ ఫార్మసిటి ఎండి డాక్టర్ లాల్ కృష్ణ మాట్లాడుతూ రాంకీ ఫౌండేషన్ సీ ఎస్ ఆర్ ద్వారా ఫార్మసిటీ పరిసర ప్రాంతాల మౌలిక సదుపాయాలు కొరకు రాంకీ ఫౌండేషన్ కృషి చేసుందని అన్నారు.5 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.గ్రామ సర్పంచ్ చేపల మసేను మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్డులను చేపడుతున్నందుకు రామ్ కి ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మసిటీ డీజీఎం గిరిధర్ బక్షి , ఎజీఎం రాఘవరెడ్డి రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె శ్రీకాంత్, జగదీష్ , మరియు గ్రామ సర్పంచ్ చేపల మసేను ,తిక్కాడ అమ్మోరు ,సూరాడ ఎర్రయ్య,మెరిగి రాజు తదితరులు పాల్గొన్నారు.



## పైడమ్మ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు



✍ జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడలో గ్రామ ఇలవేల్పు పైడిమాంబ అమ్మవారి మారువారం పండగ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయుకులు పాల్గోని ఆ కార్యక్రమంను మొదలు పెట్టారు.అన్నసమారాధన కార్యక్రమంకి చుట్టూ పక్కల ప్రజలు,భక్తులు విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్బంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అమ్మవారి ఆలయం వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేసిన సినిమాహల్ జంక్షన్ వ్యాపార వేత్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ వారిపై అమ్మవారి దయ ఎల్ల వేళలా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు, ఎంపీటీసీ పయిల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు, నాయుకులు రెడ్డి శ్రీనివాసరావు, పయిల రామ చంద్ర రావు, పయిల అప్పలనాయుడు, సినిమాహాల్ జంక్షన్ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో విద్యార్థుల రాస్తారోకో



✍ జయభేరి, హైదరాబాద్:

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్దులు రాస్తా రోకో చేయడంలో పోలీసులు ఓయూ కు వెళ్లే రహదారులను బందు చేసారు. ఓయూ టెక్నాలజీ హాస్టల్ బాత్రూం పైకప్పు పెచ్చులు మీద పడి ఒక విద్యార్థికి స్వల్ప గాయాలు అయ్యాయి. తమకు భద్రత కల్పించాలనీ విద్యార్దులు డిమాండ్ చేసారు. గతంలో ఎన్నోసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదు. బాత్రూములకు వెళ్లాలంటే నే భయమేస్తుంది. వెంటనే అధికారులు హాస్టల్ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేసారు.

## చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు అందజేత

- భవిష్యత్తులో మరిన్ని సేవలు
- ఫౌండేషన్ నిర్వాహకులు హనుమంతు సాయి చంద్ర గౌడ్

✍ జయభేరి, దేవరకొండ :



చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలోని బిసి బాలికల గురుకుల పాఠశాల కు మంగళవారం ఫౌండేషన్ నిర్వాహకులు హనుమంతు సాయి చంద్ర గౌడ్ చేతుల మీదుగా ఫ్యాన్లు అందజేశారు.
ఈ సందర్భంగా సాయిచంద్ర గౌడ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని విద్యార్థినిల సౌకర్యార్థం నాలుగు ఫ్యాన్లు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. పదవ తరగతి విద్యార్థినిలు జరగబోయే పరీక్షల్లో మంచి ప్రతిభ ను కనబరిచి ఉత్తీర్ణతను సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.
తమ వంతు సహకారంగా పాఠశాలలో ఫ్యాన్లు అందజేసిన సాయి చంద్ర గౌడ్ కు పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరి శాలువా, బొకే అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్న మల్లేశ్వరి, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, గిరి, సైదులు తో పాటు ఉపాధ్యాయినిలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## ఐదు అసెంబ్లీ స్థానాలు ఎస్టీలకు కేటాయించాలి

✍ జయభేరి, దేవరకొండ :

త్వరలో జరగబోయే డి లిమిటేషన్ భాగంగా అసెంబ్లీ స్థానాల్లో సాధించడం కొరకై పోరాటం చేయడానికి గిరిజన నాయకులు గిరిజన ప్రజాప్రతినిధులు గిరిజన సంఘాలు వివిధ పార్టీలో కలిగి ఉన్న పార్టీ నాయకులు కుల సంఘాలు సమిష్టిగా కలిసి ఉండి 34 స్థానంలో కనీసం ఐదు ఎస్టి స్థానాల్లో సాధించుట కొరకై పోరాటం చేయాలని పిలుపునిచ్చినారు. జర్పుల లోక్య నాయక్ మాజీ గిరిజన సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు.

## లారీ ఓనర్స్ ఎన్టీపీసీ హిందూజా ప్రతినిధులతో పరవాడ పోలీస్ శాఖ ప్రత్యేక సమావేశం

పరవాడ:



పరవాడ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం బొగ్గు మరియు యాస్ రవాణా చేసే లారీల యజమానులు వాటి కంపెనీలు అయ్యిన ఎన్టీపీసీ,హిందూజా కంపెనీల ప్రతినిధులు తో పోలీస్ శాఖ వారు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ప్రధానంగా హిందుజా మరియు ఎన్టీపీసీ డైక్ మధ్య పని చేసే ఫ్లై యాష్ మరియు కొల్ రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు ఉదయం 07:30 గంటల నుండి 09:30 గంటల వరకు, సాయంత్రం 17:00 గంటల నుండి 19:30 గంటల వరకు నిర్దిష్టమైన సమయాలను కఠినంగా పాటించాలని ముఖ్యంగా ఈ సమయాలలో లారీలు లంకెలపాలెం జంక్షన్‌ను చేరకుండా లేదా దాటకుండా ఉండాలని లారీల లో పరిమితికి మించిన లోడ్ లు వేయకుండా ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గించకుండా పోలీస్ వారికి సహకారం అందిచాలని ఒక వేళ నిబంధనలు అతిక్రమించిన యెడల వారిపై చట్ట ప్రకారం తీసుకొని చర్యలకు వారు బాధ్యత వహిస్తారని ఈ సమావేశంలో ప్రతినిధులకి లారీ యజమానులకి చెప్పడం జరిగిందని అని పోలీస్ శాఖవారు ప్రతిక ప్రకటన ద్వారా తెలియజేసారు.ఈ సమావేశంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ విష్ణు స్వరూప్, పరవాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్ .మల్లికార్జున రావు, ఎస్ ఐ బి .కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఆర్డిఓ సమావేశం

- ఆర్డీవో సమక్షంలో అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ రాజస్వ మండలాధికారి కార్యాలయంలో చీఫ్ ఎలెక్ట్రోరల్ అధికారి, తెలంగాణ ఆదేశాల మేరకు దేవరకొండ అసెంబ్లీ నియోజక వర్గం లోని అన్నీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తో మంగళవారం ఎన్నికల నమోదు అధికారి,రాజస్వ మండలాధికారి, ఎస్. రమణ రెడ్డి,ఆధ్వర్యంలో ఆల్ పొలిటికల్ పార్టీ వారపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను గురించి తెలియజేస్తూ అన్ని పార్టీలు రానున్న సర్పంచ్, ఎంపిటిసి ఎలక్షన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్ కిరణ్, కాంగ్రెస్ , బీజేపీ, బీఆర్ఎస్, తెలుగుదేశం,సీపీఎం, సీపీఐ పార్టీల నుంచి నాయకులు తదితరులు హాజరయ్యారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి రథోత్సవం

✍ జయభేరి, చింతపల్లి :



చింతపల్లి మండలం, తీదేడు(వెంకటంపేట) గ్రామమంలో శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవం నకు వేలాది భక్తులు వచ్చారు. గ్రామ ప్రజలు, భక్తులు రథోత్సవంను తేరును సంతోషంతో గుంజడం జరిగింది. ఈకార్యక్రమంలో చింతపల్లి S I బిమనమోని యాదయ్య తీదేడు మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, కొరివి యాదగిరి, కలగొని యాదగిరి, కాయితి బుచ్చి రెడ్డి, మద్రు పాండురంగారావు, గొడుగు సత్తయ్య, సోనాగంటి కృష్ణామాచారి, మునగాల గురువా చారి,సోనాగంటి గోవర్ధనా చారి,గొడుగు సత్తయ్య,ఐతమోని మల్లయ్య, గునమోని శ్రీనివాస్, దాసరి ముత్తయ్య,తిరుమని పాపయ్య, మోర కిరణ్ బాబు, గునమోని శ్రీనివాస్, కొండల్, స్థిరములు, కేశవ చారి, లక్ష్మీపతి, బృంగి వెంకటయ్య, తిరుమని చంద్రశేఖర్, మర్ల శేఖర్, శంకర్, భారత్, ఆంజనేయులు, ధరణిపతి రమణ రావు, అశోక్, రాజు, గునమోని రాములు, బల్దూరి వెంకట్, G వర్మ, శివర్ల అంజయ్య, గురువా చారి, శ్రీనివాస్, కాయితి వెంకట్ రెడ్డి, శివర్ల శంకర్ యాదవ్, పూజారి సురభి కృష్ణమూర్తి, విశ్వనాథం, పరిపూర్ణ చారి, మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సామూహిక వివాహానికి దరఖాస్తు చేసుకోండి

- మాజీ మంత్రి రఘువీరారెడ్డి

✍ జయభేరి, శ్రీ సత్యసాయి జిల్లా :

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా 3 రోజులు పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ రఘువీరారెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం కూడా సామూహిక వివాహాలు జరిపిస్తున్నట్లు వివరించారు. వివాహం చేసుకునే వారు నేటి నుంచి వచ్చే నెల 4వ తేదీలోపు దేవస్థానంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రభాత
జయభేరి
సినిమా
19-03-2025
బుధవారం
jayabheridaily.com



# అభిమానులకు విందుభోజనమేనట?

అగ్ర హీరో చిరంజీవితో సినిమా చేసే అవకాశం వస్తే.. వింటేజ్ లుక్ అంటూ తెగ ఆరాటపడిపోతుంటారు నేటి యువ దర్శకులు. అయితే.. నిజానికి ఆనాటి చిరంజీవిని ఏడు పదుల ఈ వయసులో ఆవిష్కరించడం సాధ్యమా? అసలు ఆ ఆలోచన కరెక్టేనా? చిరంజీవి సాటి హీరోలైన రజనీకాంత్, కమల్‌హాసన్, మమ్ముట్టి, బాలకృష్ణ, మోహన్‌లాల్ లాంటివాళ్లు వయసుకు తగ్గ పాత్రలు చేస్తూ విజయాలను అందుకుంటున్న తరుణంలో ఇంకా వింటేజ్ లుక్ అంటూ పాకులాడటం యంగ్ డైరెక్టర్లకు కరెక్ట్ కాదేమో.. దర్శకుడు అనిల్ రావిపూడి చేయబోతున్న సినిమాలో కూడా చిరంజీవి వింటేజ్ లుక్‌లో కనిపిస్తారని, డ్యూయెట్లతో స్టెప్పులతో మోత పుట్టిస్తారని, సినిమాపేరు 'సంక్రాంతి అల్లుడు' అంటూ.. రకరకాల వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే వీటన్నింటికీ తను రాసుకున్న కథతో చెక్ పెట్టేశారట అనిల్ రావిపూడి.

మెగాస్టార్ కోసం ఆయన రాసుకున్న కథకు సంబంధించిన అసలైన సమచారం వెలుగు చూసింది. ఇందులో చిరంజీవికి డ్యూయెట్లే ఉండవట. లవ్ ట్రాక్ అసలే ఉండదట. పైగా కంప్లీట్ ఫ్యామిలీ మ్యాన్‌గా వయసుకు తగ్గ పాత్రలో కనిపిస్తారట. అలాగే.. కామెడీ విషయంలోనూ అనిల్ రాజీపడలేదట. కామెడీ పండించడంలో మెగాస్టార్ మాస్టర్ అని అందరికీ తెలిసిందే. అందుకు తగ్గట్టే క్యారెక్టరైజేషన్ కూడా రాసుకున్నారట అనిల్. ఇక యాక్షన్ సీన్స్ అయితే ఓ రేంజ్‌లోనే ఉంటాయని తెలుస్తున్నది. రాయలసీమ నేపథ్యంలో కథంతా సాగుతుందనీ, అందుకే చిరంజీవి కూడా చిత్తూరు యాసను ప్రాక్టీస్ చేసే పనిలో ఉన్నారనీ సమాచారం. మొత్తంగా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమే వీర్దిదరి కాంబినేషన్‌లో రానున్నదని తెలుస్తున్నది.

# సుకుమార్ సినిమాలో విలన్‌గా?



బాలీవుడ్ బాద్షా షారుక్‌ఖాన్‌తో అగ్ర దర్శకుడు సుకుమార్ ఓ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారని, ప్రస్తుతం కథా చర్చలు జరుగుతున్నాయని గత కొద్ది నెలలుగా ముంబయి సినీ సర్కిల్స్‌లో గాసిప్స్ వినిపిస్తున్నాయి. షారుక్‌ను నెగెటివ్ షేడ్స్ ఉన్న పవర్‌ఫుల్ పాత్రలో ప్రజెంట్ చేస్తూ సుకుమార్ ఓ స్క్రిప్ట్ చేశారని, రూరల్ పొలిటికల్ కథాంశంతో కూడిన ఈ సినిమాలో షారుక్ ఖాన్ పాత్ర రా అండ్ రస్టిక్‌గా సాగుతుందని, ఇందులో సామాజిక అంతరాలను కూడా చర్చించారని ఆ గాసిప్స్ సారాంశం. అయితే ఇందులో నిజానిజాలు ఎలా ఉన్నా..ఈ సూపర్ కాంబో సాకారమైతే చూడాలని అభిమానులు మాత్రం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్‌లో ఎదురులేని హీరోగా ఉన్నారు షారుక్‌ఖాన్, ఇక 'పుష్ప 2'తో భారతీయ సినిమాలో కొత్త చరిత్ర సృష్టించారు సుకుమార్. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్ అంటే ఇక అభిమానులకు పండగే. బాక్సాఫీస్‌కు కాసుల వర్షమే అంటున్నారు. అయితే ప్రస్తుతం సుకుమార్, షారుక్‌ఖాన్‌లకు ఉన్న సినిమా కమిట్‌మెంట్స్ దృష్ట్యా మరో రెండుమూడేళ్ల తర్వాత వారి కాంబినేషన్‌లో సినిమా కార్యరూపం దాల్చే అవకాశముందని అంటున్నారు.

# రెండుసార్లు పెళ్లైన వ్యక్తితో ప్రేమ..



సొంతం సినిమాకు టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానం ఉంది. ఒకప్పుడు ఈ మూవీ మంచి విజయాన్ని అందుకుంది. అలాగే ఇందులోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పటికీ యూట్యూబ్ లో ఈ మూవీ పాటలకు మంచి రెస్పాన్స్ వస్తుంటుంది. డైరెక్టర్ శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన ఈసినిమాలో ఆర్యన్ రాజేష్ హీరోగా.. నమిత కథానాయిగా నటించింది. ఇక ఇందులో మరో హీరో రోహిత్ సైతం కీలక పాత్రలో కనిపించగా.. అందరి కంటే ఎక్కువగా అడియన్స్ దృష్టిని ఆకర్షించింది మరో అమ్మాయి. తనే నేహా పెండ్సే. ఈ సినిమాలో నటిస్తున్న సమయంలో నేహా వయసు కేవలం 17 సంవత్సరాలు మాత్రమే. తెలుగుతోపాటు మరాఠీ, కన్నడ, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. అయితే తెలుగులో అవకాశాలు రాకపోవడంతో.. సైలెంట్ గా పెళ్లి చేసుకుని ఇండస్ట్రీకి దూరమయ్యింది. బిగ్ బాస్ సీజన్ 12లో పాల్గొంది. అంతేకాకుండా బుల్లితెరపై పలు సీరియల్స్, షోలలో కనిపించింది. సినిమాలతోపాటు అటు ప్రకటనలలోనూ కనిపించింది. 2020లో వ్యాపారవేత్త శార్దూల్ సింగ్ బియాస్‌ను వివాహం చేసుకుని సినిమాలకు గుడ్ బై చెప్పేసింది. అయితే నేహా పెళ్లి చేసుకోవడానికి ముందే శార్దుల్ రెండుసార్లు విడాకులు తీసుకున్నారు. అంతేకాదు అతడికి ఇద్దరు అమ్మాయిలు సైతం ఉన్నారు. నేహా భర్త శార్దూల్ దాదాపు 22 కంపెనీలకు యజమాని. మొత్తం 125 డాలర్ల ఆస్తి కలిగి ఉన్నాడు. అంటే దాదాపు పదిన్నర వేల కోట్లకు పైగా ఉంటుంది.



# బోల్డ్ హీరోయిన్‌గా సూపర్ క్రేజ్..

ఈ క్యూటీ ఒకప్పుడు టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్. ఇప్పుడు కూడా సినిమాల్లో నటిస్తుందనుకోండి.. కానీ రాను రాను సినిమా అవకాశాలు తగ్గిపోయాయి. ఒకప్పుడు తన సినిమాలతో అరకోటికి పైగా సంపాదించిన ఈ అందాల తార ఇప్పుడు కేవలం టాక్ షోలకే పరిమితమైంది. అప్పట్లో బోల్డ్ పాత్రలతో అలరించిన ఈ అందాల తార ఇప్పుడు బోల్డ్ కామెంట్స్ తో తరచూ వార్తల్లో నిలుస్తోంది. తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ లోనూ సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ మరెవరో కాదు తేజస్వి మదివాడ. ఎన్నో ఇబ్బందులు పడి చదువు కొనసాగింది. రెండేళ్లపాటు లంచ్ టైంలో పానీపూరి తిని కడుపు నింపుకున్నానంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది తేజస్వి. కాగా జర్నలిజం చదివిన ఈ ముద్దుగుమ్మ నటనపట్ల ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మహేశ్ బాబు నటించిన సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో ఈ భామకు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత ఆర్జీవీ తెరకెక్కించిన ఐస్ క్రీమ్ సినిమాలో సోలో హీరోయిన్ గా నటించింది. అయితే తన కెరీర్ లో ఎక్కువగా సెకెండ్ లీడ్ పాత్రలనే పోషించింది తేజస్వి. అందులోనూ చాలా వరకు బోల్డ్ పాత్రలే. అలాగనీ ఈ సొగసరి ఆదాయం తక్కువేమీ కాదు. ఇన్ స్టా గ్రామ్ లో ఒక పోస్ట్ పెడితే లక్షల రూపాయలు వచ్చేవని ఒక సందర్భంలో చెప్పుకొచ్చింది తేజస్వి. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. అంతా తలకిందులైంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ కేవలం టాక్ షోలకే పరిమితమైంది.



# మహేష్ సినిమాలో ప్రియాంక రోల్ లీక్..!

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం SSMB 29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం.

ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది.

మహేష్‌తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశాలోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com